నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 09 నవంబర్ 2024 | పేజీలు 8

# టీటీడీ బోర్డు మెంబర్‌గా పనబాక ప్రమాణ స్వీకారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా పనబాక లక్ష్మీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. తిరుమలలో తిరుమల తిరు పతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు పనబాక లక్ష్మి తిరుమల దేవస్థానంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పనబాక లక్ష్మీ భర్త పనబాక కృష్ణయ్య, మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. పనబాక లక్ష్మీ మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.

## అప్రోచ్ రోడ్లను పరిశీలించిన అదనపు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సూచనల మేరకు అడిషనల్ కమిషనర్ వైఓ నందన్ నేషనల్ హైవే నుండి నెల్లూరు సిటీలోకి కలిసే అప్రోచ్ రోడ్ల జంక్షన్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ట్రాఫిక్ పోలీస్, ఆర్టీఓ శాఖల సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా నిబంధనలను అనుసరించి నిర్వహించాల్సిన సెంట్రల్ లైటింగ్, సైన్ బోర్డులు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్, హైలైట్ హైమస్ట్ లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు, నిర్వహణ గురించి పలు సూచనలు జారీ చేశారు.

# ఏపీలోనే సర్వేపల్లిని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం



**గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం**

■ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

*వెంకటాచలం, మేజర్‌న్యూస్ :*

నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రాష్ట్రంలోనే సర్వేపల్లి నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వెంకటాచలం మండలం చెముడుగుంట సమీపంలోని శ్రీడ్స్ కల్యాణ మండపంలో గిరిజనుల ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ, జిల్లా, మండలస్థాయి అధికారులు హాజరై గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. సర్వేపల్లి నియోజకవర్గం 5 మండలాల నుంచి గిరిజనులు భారీగా తరలి వచ్చారు. గిరిజనుల అర్జీలు ఆన్‌లైన్ నమోదు కోసం 15 ప్రత్యేక కౌంటర్లు, ఆధార్ కార్డుల నమోదు కోసం ఐదు ప్రత్యేక కౌంటర్లు, 25 మంది సచివాలయ ఉద్యోగులతో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సోమిరెడ్డి అన్నారు. గిరిజనులకు అన్ని సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా సోమిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు తదితర ధ్రువీకరణ పత్రాలు లేని గిరిజనులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచి పేదరికం నుంచి ఆయా కుటుంబాలు బయటపడేందుకు విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు

-మిగతా 2లో



## విద్యతోనే కులమతాలు దూరం

■ ప్రతి ఒక్కరికి అట్రాసిటీపై అవగాహన ఉండాలి

■ జిల్లా సీఐడీ డీఎస్పీ కోటారెడ్డి

2 లో




## అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

**భగత్‌సింగ్ కాలనీలో పోలీసుల కార్డెన్ సర్చ్**

**15 బైకుల స్వాధీనం - ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి**



2 లో

పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేస్తున్న సీఐ అన్వర్‌బాషా

## వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విభజిత నెల్లూరు జిల్లా జీడీపీ కేవలం వ్యవసాయం ద్వారా మాత్రమే పెరిగే అవకాశం ఉన్నందున, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి సిడ్బి కృషి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కోరారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని ప్రైవేట్ హొటల్లో ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్‌ను సిడ్బి స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు క్లస్టర్లు ఆశాజనక పురోగతిలో లేనందున, వాటి ఉత్పత్తిని పెంచే విధంగా, ఆర్థిక వృద్ధికి సిడ్బి ఇతోధికంగా తోడ్పడాలన్నారు. సిడ్బి స్కీమ్‌లో ఉన్న వారందరికీ ఆర్థిక సహాయం అందించడం, మెరుగైన

-మిగతా 2లో

## విద్యతోపాటు విలువలు కూడా ముఖ్యం

■ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విలువలను నేర్పించాలి

■ ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తాం

■ ఉత్తమ గురువులకు పురస్కారాలు

■ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు/బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

నియోజకవర్గస్థాయిలో విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి ఉంచామని, విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా విలువలను కూడా నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన

-మిగతా 2లో




# అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

**భగత్‌సింగ్ కాలనీలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు - 15 బైకుల స్వాధీనం - జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. శుక్రవారం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో సిబ్బంది భగత్ సింగ్ కాలనీలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించారు. 400 ఇళ్లను పరిశీలించడంతో పాటు 15 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు భగత్ సింగ్ కాలనీలో తనిఖీలు నిర్వహించామన్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ.. పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా.. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్ర మ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని సీఐ అన్వర్‌బాషా హెచ్చరించారు. తనిఖీలలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవతను దర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఆలయ లాంచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ, ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఓట్టూరు సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మార్కెట్ వ్యూహాలను గుర్తించడం, తద్వారా వారి అవకాశాలను పెంచాలన్నారు. అదేవిధంగా జిల్లాలో బత్తాయి, మామిడి తదితర పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని, వారికి స్థానిక మార్కెట్ కాకుండా పెద్ద ఎత్తున విదేశాలకి ఎగుమతి చేసే విధంగా చూడాలన్నారు. అలాగే బత్తాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు సాంకేతిక సహకారం అందించాలన్నారు. అదేవిధంగా డీఆర్‌డీఏ ద్వారా మహిళా సంఘాలు తయారు చేస్తున్న పలు రకాల ఉత్పత్తులకు ఈ-కామర్స్ ద్వారా ఆన్‌లైన్ అమ్మకాలు చేసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. సిడ్బి హైదరాబాద్ రీజియన్ జనరల్ మేనేజర్ వేమూరి చంద్రమౌళి సిడ్బి లక్ష్యాలను వివరిస్తూ.. చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడానికి చిన్న వ్యాపార యూనిట్ల ద్వారా రుణాలను ప్రోత్సహించడానికి వాణిజ్య బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలకు రీఫైనాన్సింగ్ చేస్తుందన్నారు. అలాగే చిన్న వ్యాపార యూనిట్ల బిల్లులను తగ్గించడంతో పాటు వ్యాపారాలకు సహాయం చేయడానికి మరిన్ని తగ్గింపులు అందిస్తుందన్నారు. ఇతర దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే చిన్నస్థాయి యూనిట్లకు సహాయం చేయడంతో పాటు అటువంటి ఎగుమతిదారుల ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రదర్శనలలో ప్రదర్శించడానికి సిడ్బీ సహాయం చేయడంతో పాటు ఆ ఖర్చులను కూడా భరిస్తుందన్నారు. అలాగే మంచి వ్యాపారవేత్తలకు సీడ్ క్యాపిటల్, వ్యాపారాన్ని నిలబెట్టుకోవడం కోసం సాఫ్ట్ లోన్‌లు అందిస్తుందన్నారు.

సమావేశంలో సిడ్బి ప్రతినిధి సురేష్, డీఐసీఏడీ శ్రీనివాస్, ఎంఎస్‌ఎంఈ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలోనే సర్వేపల్లిని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం



*(మొదటి పేజీ తరువాయి)*

అన్ని చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు సోమిరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎస్‌సి, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా పక్కదారిపట్టించి గిరిజనులకు మొండిచెయ్యి చూపిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణ రాయితీ పథకాలను కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. అమాయక గిరిజనుల భూములను కూడా పెద్ద ఎత్తున ఆక్రమించేశారని, ఫ్రీ హోల్డ్ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వీటన్నిటిపై విచారించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పారు. పారిశ్రామిక వేత్తలు, దాతలు, మిత్రుల సహాయ సహకారాలతో సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న గిరిజన కుటుంబాల ఆర్థిక పరిపుష్టికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

### ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదికకు అర్జీల వెల్లువ

గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలి వచ్చారు. ఆయా మండలాల ప్రత్యేక కౌంటర్ల వద్ద అర్జీలను ఆన్‌లైన్ చేయించుకుని అధికారులకు అందజేశారు. ఎక్కువగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అర్జీలు అందజేశారు. చాలామంది గిరిజనులు ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని అర్జీలు అందజేశారు. తమ భూములను కొంతమంది ఆక్రమించారని, ఆ భూములను తమకు ఇప్పించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు కూడా మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమల, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు గంగా భవాని, హేనాసుజన్, వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ శాఖల ఎస్‌ఈలు అశోక్‌కుమార్, వెంకటరమణ, విజయన్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపిడివో కల్పన, తహశీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యతోనే కులమతాలు దూరం

**- ప్రతి ఒక్కరికి అట్రాసిటీపై అవగాహన ఉండాలి**

**- జిల్లా సీఐడీ డీఎస్పీ కోటారెడ్డి**

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** విద్యతోనే కులమతాలు దూరం అవుతాయని, ప్రతి ఒక్కరికీ అట్రాసిటీపై అవగాహన ఉండాలని జిల్లా సీఐడీ డీఎస్పీ కోటారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో అట్రాసిటీపై విద్యార్థులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యనభ్యసిస్తే కుల మతాలు దరి చేరవన్నారు. విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతి ఒక్క చట్టంపై అవగాహన కలిగి ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఇకపోతే ఎస్సీ, ఎస్టీ ప్రజలు ముఖ్యంగా అట్రాసిటీ మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటికీ కూడా సమాజంలో పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలను దేవాలయాల్లోకి ప్రవేశించనీయకుండా, పొలాల వద్ద సమస్యలు, ప్రత్యేక ఉత్సవాలలో సమస్యలు ఇంకా తలెత్తుతూనే ఉన్నాయని వివరించారు. కారణం అట్రాసిటీపై పూర్తి అవగాహన లేకపోవడమేనని వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రజలకు అట్రాసిటీ పుస్తకాలను అందజేసిన తరవాత ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో గెలుపొందిన విజేతలకు మమెంటోళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, సీఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు, శేషం సుదర్శన్, కేతిగుంట సర్పంచ్ హరితేజ, ఇంచార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ ధనలక్ష్మి, మర్రిపాడు కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, అధికారులు, సీఐడీ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకాణిని కలిసిన మాజీ మంత్రి ఆదాల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్ర నాయకులు జిల్లాలో జరుగుతున్న అనేక అంశాలపైన, జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం దిశగా చర్యలు చేపట్టే అంశాలపైన సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు భరోసాగా ఉండేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు ఈ భేటీలో చర్చించారు. కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోట రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దిపూడి రవీంద్ర, మాజీ ఏఎంసీ చైర్మన్ యేసునాయుడు, ఏపీ స్టేట్ మాజీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, షేక్ హంషిద్ అలీ, షేక్ మొయిద్దీన్, షేక్ జాకీర్, పార్టీ నాయకులు కొండేటి నరసింహరావు, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, శ్రీఆదిత్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు విలువలు కూడా ముఖ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సర్వసభ్య సమావేశానికి కోవూరు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిగిలిన శాఖల కంటే ఎక్కువగా విద్యాశాఖపై దృష్టి సారిస్తున్నానని తెలిపారు. విద్యాశాఖ గాడిలో ఉంటేనే, మిగిలిన శాఖలు సక్రమంగా పనిచేస్తాయని ఆమె అన్నారు. కేవలం విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో ఉన్న సమస్య లను తెలుసుకున్న ఆమె ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ప్రతి సంవత్సరం కోవూరు నియోజకవర్గ స్థాయిలో 15 మంది ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా నగదు బహుమతులను అందజేస్తామన్నారు. అలాగే ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు కూడా గుర్తించి వారికి సత్కారాలు చేస్తామని తెలిపారు. అనంతరం కొందరు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖ అధికారులు డుమ్మా కొడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూరా ప్రదీప, ఎంపీడీవో శ్రీహరి, తహసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ మార్చ్ జయప్రదం చేయండి : పీఎస్‌యూ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అధిక ధరలు తగ్గించి పేదరికం నిర్మూలించాలని కోరుతూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, ఆర్ఎస్‌పి అనుబంధ విద్యార్థి సంఘం పీఎస్‌యూ సెంట్రల్ కమిటీల ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేది దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంటు మార్చ్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ నెల్లూరులోని ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో పోస్టర్ విడుదల చేశారు. అనంతరం పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర సుబ్బరాయుడు మాట్లాడుతూ.. 2014లో మేకింగ్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అనిచెప్పి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పించి పేదరికానీ నిర్ములన చేస్తామని, నియంత్రించి పేదలకు అందుబాటులోకి తెస్తామని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారం చేపట్టిన 10 సంవత్సరాలు పూర్తి అయినా ఉద్యోగ కల్పనకోసం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డున పడేవిధంగా చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వ లెక్కల గణాంకాల ప్రకారం దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా 23.7శాతం నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. వీటి పైన స్పందించాల్సిన మోడీ ప్రభుత్వం నోరు మెదపక పోవడం దారుణ అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిశ్రమల అభివృద్ధి కోసంగాని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు కానీ కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడం అన్యాయంఅన్నారు. విభజన చట్టంలో భాగం అయినా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక దేశంలో నిరుద్యోగ యువకులు తప్పుదోవ పట్టి అనేక అసాంఘిక కార్యక్రమాలకు బానిసలు అవుతూ తమ యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం, ధరలు నియంత్రణ కోసం, పేదరిక నిర్మూలన కోసం జరుగు పార్లమెంటు మార్చు కార్యక్రమంలో నిరుద్యోగ యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ జిల్లా కన్వీనర్ తిరుపతి, శివప్రసాద్, మస్తాన్. మణికంఠ, రాము తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపోరును జయప్రదం చేయండి

▶ ఏపీ జిల్లా రైతు సంఘం కార్యదర్శి వెంగయ్య



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** సీపీఎం పార్టీ ప్రజా సమస్యలపై నిర్వహించే ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలివెంగయ్య కోరారు. ఈ ప్రజా పోరు కార్యక్రమం 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని, ఉచిత విసుక విధానాన్ని త్వరగా అమలు చేయాలని, మద్యం మహిళలపై దాడులు నివారించాలని, నిరుద్యోగ సమస్య వెంటనే నెరవేర్చాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్దించాలని పలు అంశాలను అజెండాగా చేసుకుని ప్రజాపరును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో ప్రజా పోరు కరపత్రాలను శుక్రవారం ప్రజలకు పంపిణీ చేశారు. చివరి రోజు 14వ తేదీ తహసిల్దార్ కార్యాలయం వద్ద కలెక్టరేట్‌ల వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## 26 మద్యం బాటిళ్లు స్వాధీనం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న పాశం కృష్ణయ్యను గురువారం రాత్రి అదుపులోకి తీసుకొని 26 మద్యం బాటిళ్లు మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు స్వాధీనపరుచుకున్నారు. జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు మండలంలో అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ కలిగిన మద్యం షాపులలో మద్యం విక్రయించవలెనని సూచించారు.

# ఎరువుల దుకాణాలు తనఖీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలో గల ఎరువుల దుకాణాలను ఉదయగిరి వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ స్క్వాడ్‌లో భాగంగా వింజమూరు వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎన్.రామిరెడ్డి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీఏ రామిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సరసమైన ధరలకు ఇవ్వాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన రైతులకు తక్షణమే బిల్లు ఇవ్వాలన్నారు ఎరువులు పురుగు మందులు విత్తనాలు స్టాక్ నిల్వలను పరిశీలించారు. అనంతరం ఇన్వాయిస్ స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్‌ను పరిశీలించారు. డీలర్లు స్టాక్ అమ్మిన వెంటనే తప్పనిసరిగా బిల్లులను రైతులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు ఏవో సుబ్బారెడ్డి, మర్రిపాడు ఏవో ఎస్.రామ్మోహన్, వరికుంటపాడు ఏవో వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ కార్ నన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జండా చెట్టు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మంజునాథ కాఫీ కార్నర్ను శుక్రవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేరుశనగ మిని కిట్స్ విత్తన పంపిణీ

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కృషీ విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ లలిత శివ జ్యోతి ఆద్వర్యంలో రామతీర్థం పరిధిలోని గౌరీపురం గ్రామంలో వేరుశనగ పంటనందు సామూహిక ప్రతమశ్రేణి ప్రదర్శనా క్షేత్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు విశిష్ట రకం విత్తనం, ట్రైకోడెర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లలిత శివజ్యోతి మాట్లాడుతూ.. వేరుశనగ పంటను ఆశించు పురుగులు, తెగుళ్ల నివారణ, యాజమాన్యం గురించి రైతులు తెలుసుకోవాలన్నారు. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని, ట్రైకోడెర్మ దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. కుళ్ళు తెగుళ్ళు నులిపురుగులను ఈ రకం కొంతమేర తట్టుకొనే శక్తి ఉందని రైతులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు విజయ్ కుమార్ నాయక్, లోకేష్ బాబు, రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు సాయి మహేష్, రైతులు పాల్గొన్నారు.




## అక్రమ మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు (గొలుసు దుకాణాలు) చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ జివి ప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఈ విషయంపై ఒక ప్రకటనవిడుదల చేశారు. డిప్యూటీ కమిషనర్ ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పీ మద్యం అమ్మాలని అదేవిధంగా ధరలు పట్టికకూడా ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. బెల్ట్ షాపులపై ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు.



## ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కలువాయి, మేజర్‌న్యూస్ :** గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. కలువాయిలోని దళితవాడలో పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ చల్లా రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి కార్యకర్తకు, ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ లిఉండాలని గ్రామంలోని ఇంటింటా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత నివ్వాలి మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలల డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్థానిక కళాశాలలో పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా కృషి చేయాలని, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మన కళాశాలను పరిశుభ్రతగా ఉంచుకొని మనం ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా పరిపాలన భవనం వెనుక భాగం, ఓపెన్ ఆడిటోరియం ముందు గడ్డిని, పిచ్చి మొక్కలను పార్థీనియంను తొలగించారు. ప్రతి ఒక్కరూ జాతీయ సేవా పథకం చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామం, పట్టణాలలో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజలలో అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి రమేష్, డాక్టర్ దుర్గాప్రసాద్ విద్యార్థుల సలహాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ అశోక్, డాక్టర్ సూర్య, డాక్టర్ శోభ, డాక్టర్ మనోజ్, బోధ నేతర సిబ్బంది రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ కళాశాలలో న్యూస్ లెటర్ ప్రారంభం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ 'ఎలెక్ట్రాన్' పేరుతో న్యూస్ లెటర్‌ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూస్ లెటర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి అన్ని వివరాలు సెమిస్టర్ వైజ్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అన్ని కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్లేస్ మెంట్ సెల్ కండక్ట్ చేసినటువంటి వివరాలు, సెమినార్స్, వర్క్ షాప్స్ తదితర వివరాలు ఈ న్యూస్ లెటర్ నందు పొందుపరచడం అలాగే పిల్లలకు అందజేయడం యూనివర్సిటీ వారికి తెలియజేయుటకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ న్యూస్ లెటర్‌ను కళాశాల ఏవో ఆర్‌వి రమణారెడ్డి, ఈసీఈ హెచ్ఓడీ సునీల్ రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు కలిసి ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తితో స్పందించిన ఆర్పీఎఫ్ సిబ్బంది





**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ విజయవాడ నుండి బిట్రగుంట వస్తున్న ట్రైన్ 07978 ప్యాసింజర్ రైలులో గురువారం రాత్రి ప్రయాణం చేస్తూ తను దిగవలసిన కావలి రైల్వే స్టేషన్ రావడంతో హడావుడిగా ట్రైన్ దిగి కొంత దూరం ప్రయాణించిన తర్వాత ల్యాప్ టాప్ బ్యాగును కంగారులో మర్చిపోయి దిగినట్లు కావలి ఆర్పీఎఫ్, స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించడంతో సమయస్ఫూర్తితో స్పందించిన సిబ్బంది నిమిషాల వ్యవధిలో బిట్రగుంటకు రైలు చేరుకునే సమయంలోపు డ్యూటీలో ఉన్న ఆర్పీఎఫ్, స్టేషన్ మాస్టర్, పాయింట్ మెన్‌ల సహకారంతో రైలులో మరిచిపోయిన బ్యాగును తిరిగి మరల కావలి రిటర్న్ ట్రైన్‌కు పంపి బాధితురాలికి బ్యాగును అందజేశారు. 50వేల రూపాయల విలువగల లాప్ టాప్‌ను నిమిషాల వ్యవధిలో కనుగొని తిరిగి మరల తనకు చేర్చినందుకు ఆమె రైల్వే సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యేకు అభినందనలు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా రెండవసారి ఎన్నికైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని బీజేపీ జిల్లా కన్వీనర్, ప్రముఖ న్యాయవాది దాసరి ప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో కలిసిన ఆయన శాలువా కప్పి మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు.

## పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన మల్లికార్జున



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కరకటి మల్లికార్జున హరిజనవాడ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభ్యత్వం వల్ల కార్యకర్తలకు 5లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చేయబడుతుందని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి మట్టి ఖర్చులు కింద వెంటనే రూ.10వేలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు పూర్తిగా తెలుగుదేశం పార్టీ విద్యను అందిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా రామారావు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా కేసిహెచ్ రామారావును నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 20 మంది డీఎస్పీల బదిలీల్లో భాగంగా నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా కేసిహెచ్ రామారావును నియమించారు. ఆయన గతంలో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో సీఐగా పని చేశారు. పదోన్నతిపై డీఎస్పీగా నెల్లూరుకు కేటాయించారు. బదిలీలు అయిన డీఎస్పీలు తక్షణ బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులలో డీజీపీ ద్వారక తిరుమలరావు ఆదేశించారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వావిళ్ళ గ్రామంలో నెల్లూరుకు చెందిన జయ భారతి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. తమ హాస్పిటల్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు వావిళ్ళ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టేమన్నారు. ఈ శిబిరం ద్వారా దాదాపు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారులచే ప్రత్యేక ప్రచార రోజులు

● తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులచే ఈనెల 9, 10, 23, 24వ తేదీల్లో సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలంలోని పోలింగ్ ప్రత్యేక ప్రచార రోజులు నిర్వహించ బడతాయని తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. పైన తెలిపిన తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బూతులు అధికారులు ముసాయిదా ఓటర్లు జాబితాకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు జాబితాలో నమోదు అయిందా లేదా అనే విషయాన్ని పరిశీలన చేసుకోవాలని తెలిపారు.

# మహిళా సాధికారత, బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్), నర్సింగ్ కాలేజీలో మహిళా సాధికారత, బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మహిళా సాధికారత, బాలల అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హెన సుజాన్ ఈ కార్యక్రమాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సమస్యలు, జెండర్ సమానత్వం, బాలికల విద్య, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా 'శక్తి సబల్' కార్యక్రమం, "బేటీ బచావో, బేటీ పడావో" ఉద్యమాలపై అవగాహన కల్పించడం జరిగింది, బాలికలను రక్షించడం, విద్యను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పోషణ యాక్ట్ 2013 (మహిళలపై లైంగిక వేధింపులను నివారించే చట్టం) బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి వివరమైన సమావేశాలు నిర్వహించారు. మహిళలు,




పిల్లలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా, మహిళా సాధికారత, బాలల అభివృద్ధి శాఖ మహిళలు, బాలికలకు సురక్షిత, సాధికారత కల్పించే వాతావరణాన్ని అభివృద్ధి చేయడంలో కట్టుబడి ఉండాలని సీడీపీఓ లక్ష్మీ దేవి, వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్ సీఏ షైక్ సహనాజ్, పరలీగల్ ఎన్.ప్రశాంతి సోషల్ కౌన్సిలర్ టి.కమల, కేసు వర్కర్ జి.సాధన, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ కామేశ్వరి, ప్రొఫెసర్ గీత, లెక్చరర్ శశికళ, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# జరగబోయే ప్రజా పోరును విజయవంతం చేయండి




**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో బజార్ సెంటర్ నందు సీపీఎం పార్టీ గోనె దయాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోని దయాకర్ మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ప్రైవేటి కరణ ఆపాలని కృష్ణపట్నం పోర్టు టెర్మినల్‌ను పునరుద్దించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్నటువంటి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని చదువుకున్న విద్యార్థులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని రాజ్యాంగానికి తూట్లు పొడిచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే జెమిలి ఎన్నికలను వెంటనే విరమింప చేసుకోవాలని జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తిచేసే లబ్ధిదారులు వెంటనే అందించాలని అన్ని సమస్యలపై నవంబరు 14న జరగబోయే ప్రజా పోరులో ప్రజలందరూ పాల్గొని భాగస్వాములు కావాలని కోరుకుంటున్నానుఅని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనీ దయాకర్ వి.దేవానంద్, టి.నరసింహ, ఎస్.సామ్యూల్, డి.చంద్రశేఖర్, కే.హరి, జై.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# డీబీఎస్ కళాశాలలో కబడ్డీ పోటీలలో ఫైనల్ విజేతలు

**కావలి, మేజర్‌న్యూస్ :** డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులు పాటు జరిగిన అంతర్ జిల్లా అండర్ 19 కబడ్డీ పోటీలలో శుక్రవారం మూడో రోజు ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ ఫైనల్ పోటీల్లో వెస్ట్ గోదావరి, శ్రీకాకుళం జట్ల మధ్య ఉత్కట్టంగా సాగిన ఈ పోరులో విజేతలుగా వెస్ట్ గోదావరి నిలిచారు. మొత్తం 13 జిల్లాల జట్లలో మూడు రోజులు పాటు ఈ పోటీలు జరిగాయి. ఫైనల్‌లో రెండు జిల్లాల మధ్య పోటీ ఉత్కంఠంగా కొనసాగింది. ఫైనల్ విజేతలుగా ఈస్ట్ గోదావరి జిల్లా నుండి విజయ కేతనం ఎగరవేశారు. ఈ పోటీల్లో ప్రథమ విజేతగా ఈస్ట్ గోదావరి ద్వితీయ విజేతగా శ్రీకాకుళం తృతీయ విజేతగా నెల్లూరు చెట్లు గెలుపు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దాంశెట్టి శ్రీనివాస్ నాయుడు హాజరయ్యారు. అనంతరం వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గెలుపు ఓటములు సహజమని ప్రతి మనిషి జీవితంలో పోరాడుతూ, ఉండాలని ఈ పోరాటంలో విజయం ఎవరిని వరిస్తుందో తెలియదు కాబట్టి ప్రతి ఒక్కరూ విజయం కోసం పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుదీర్ నాయుడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు




అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రమేష్ బాబు టీవీ ఈవో మధుబాబు ఆర్ఐఓ శ్రీనివాసులు స్టేట్ కబడ్డీ నెల్లూరు జిల్లా అండర్ 19 ఆర్గనైజేషన్ సెక్రటరీ డి.శిరీష డీఎస్‌టీఓ రాజు గవర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ జడ్పీహెచ్ఎస్ స్కూల్ పీడీ చిరంజీవి, డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల పీడీ దాసరి శివసాగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెత్తపై సమరం కార్యక్రమంలో..

# మున్సిపల్ కమిషనర్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పాత ఊర్లో ఉన్న రాజీవ్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఎక్కువగా చెత్త నిలువలు ఉన్నందున ప్రజల ఫిర్యాదు మేరకు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. అక్కడి ప్రాంతాలను పరిశీలించి అక్కడ రాజీవ్ విగ్రహం దగ్గర ఉన్న చెత్త పాయింట్లు తీసివేసి అక్కడ ప్రదేశాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్ది తులసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఆవాజ్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల ఆవాజ్ ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీల సమస్యలపై ఆవాజ్ కమిటీ మండల ఉపాధ్యక్షులు రహంతుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చా లన్నారు. ముఖ్యంగా మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యా పథకం, పేద ముస్లింలకు దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఆర్థికసహాయం, 50ఏళ్ళకే పెన్షన్ సదుపాయం కల్పిస్తామన్న హామీలను నెరవేర్చాలని కోరారు. ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న ఇమామ్ మౌసంలా జీతాలను వెంటనే విడుదల చేయాలని, మసీదులు కబరుస్తాన్, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకై నిధులు పెంచాలన్నారు.

# రెండు కార్లు ఢీ.. నలుగురికి స్వల్ప గాయాలు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు, మండలం చంద్రశేఖరపురం స్థానికుల వివరాల మేరకు చంద్రశేఖరపురం హైవే పై రెండు కార్లు ఢీ కొట్టుకున్నాయని కారులో ప్రయాణిస్తున్న నలుగురికి చిన్న చిన్న గాయాలు అయ్యాయని పెయ్యాలపాలెం గ్రామం నుండి హైవే పైకి వస్తున్న కారు చెన్నై నుండి కావలి వైపు వెళుతున్న కారును ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో పెయ్యాలపాలెంలోని జామ్స్ తవుడు ఫ్యాక్టరీ ఎండీ సంజయ్‌కి, తన భార్యకి, చెన్నై నుండి వెళుతున్న కారులో ఉన్న భార్యాభర్తలు గాయాలు అయ్యాయని హుటా ఊటిన మొబైల్ పోలీస్ వారు హాస్పిటల్‌కి తరలించారు. మిగతా వారిని నెల్లూరు 1033 హైవే అంబులెన్స్‌లో అపోలో హాస్పిటల్‌కు తరలించారు. కొడవలూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతూ ఉన్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న స్మశాన వాటికను శుక్రవారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలు ప్రభావం వల్ల అక్కడ పరిస్థితులను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. నీరు ఎక్కువగా ఉన్నందున అక్కడ ఇబ్బందులకు గురవుతున్నారని, కావలి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం వారికి తగు సూచనలు సలహాలు చేసి నీరు నిలవకుండా చూడాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవింధ్యపరమేశ్వరికి కార్తీక మాస పూజలు





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు కొండపై వెలసియున్న శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు కార్తీకమాసం సందర్భంగా కార్తీక శుక్రవారం పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకంలో నిర్వహించినారు భక్తులందరికీ తీర్థప్రసాదాలు వినియోగించారు. అనంతరం అమ్మవారి పల్లకిసేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారి సన్నిధిలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, శివ మాలదారులు పాల్గొన్ని ప్రత్యక పూజలు చేశారు. ఉభయ దాతలుగా నెల్లూరు లాయర్ పత్రిక అధినేత తుంగ ప్రభువు వారి ధర్మపత్ని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఉదయం నుంచి జరిగిన అమ్మవారి కార్తీక మాస పూజలు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆ శాఖ అధికారులు శుక్రవారం నిర్వ హించారు. వ్యవసాయశాఖ సంచాలకులు రాజ్‌కుమార్, మండల వ్యవ సాయ అధికారిజోత్స్నా రాణి మండలంలోని దొరువులపాలెం, ముత్తుకూరు లోని రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఇందుకూరుపేట సబ్ డివిజన్ పరిధిలో బిపిటి5204 రకం విత్తనాలు 604క్వింటాళ్ళు ఆర్ఎన్ఆర్ 15048 రకం విత్తనాలు 62 క్వింటాళ్ళు కేఎన్ఎంఐ రకం విత్తనాలు 247క్వింటాళ్ళు, ఎన్ఎల్ఆర్ 34449రకం 17క్వింటాళ్ళు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. రైతులు ఈనెల 10వ తేదీ లోపల బిపిటి 52 04 రకం విత్తనాలు నారు పోసుకోవచ్చని తెలిపారు. మిగిలిన రకాలు ఈనెల 15 తర్వాత నారు పోసుకుని విత్తుకోవాలి అధికారులు తెలియ జేశారు. వరి విత్తనాలు కావలసిన రైతులు ఇందుకూరుపేట,తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల వ్యవసాయ అధికారులను కలిసి సబ్సిడీపై తీసుకెళ్లాలని కోరారు. రైతుల విత్తనాలు నారు పోసేముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. రసాయన ఎరువులు తగినంత అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎరువులు ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సొసైటీల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జరగనున్న శాసనసభ సమావేశాల్లో నిధులు కేటాయింపులు చేసేలా చర్యలు చేపట్టాలని ఆవాజ్ కమిటీ జిల్లా సభ్యులు షేక్ నాయబ్ రసూల్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల ఆవాజ్ కమిటీతో కలిసి తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పలు హామీలను ఇచ్చారని, వాటి అమలు చేయాలన్నారు. మై నారిటీ విద్యార్థులకు విదేశీ విద్య, దుల్హన్ పథకం అమలు చేయాలన్నారు. పేద ముస్లింలకు రూ.లక్ష ఆర్థికసాయం అందించడంతోపాటు రూ.5 లక్షల వరకు రాయితీ రుణాలు అందించాలన్నారు. 50 ఏళ్లకే పింఛన్ హామీని నిలబెట కోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఇమామ్, మౌజన్ల వేతనాలు చెల్లించాలన్నారు. వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా శాసనభలో తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు నజీర్ భాషా. బాషా, గపూర్ సాహెబ్, బాలకృష్ణ, సీపీఎం నాయకుడు పరుద్దీన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి



**కలువాయి, మేజర్‌న్యూస్ :** టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతానికై ఈ సభ్యత్వ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య, ఉద్యోగ, వైద్య సదుపాయం అందుతుందని, సహజంగా మరణించిన వ్యక్తికి మట్టి ఖర్చులకు 10వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు.

నైపుణ్య దర్శిని యాప్ ద్వారా..

# వెల్ఫేర్ కార్యదర్శులకు శిక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య దర్శిని (స్కిల్ సెన్సస్ ) ప్రతిష్టాత్మకంగా చేపట్టనుంది ఇందులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వున్నటువంటి వెల్ఫేర్ కార్యదర్శులకు నైపుణ్యం యాప్ పై శుక్రవారం శిక్షణా తరగతులను నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ నిర్వహించారు.

# కావలి తహసిల్దార్‌ని సన్మానించిన పాదర్తి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇటీవల నూతన ంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ శ్రవణ్ కుమార్‌ను శుక్రవారం ఆర్యవైశ్య నాయకులు పాదర్తి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అనంతరం వారు మాట్లాడుతూ, కావలి పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం అర్జీదారుల సమస్యలను అలాగే విద్యార్థుల ఆదాయం, నివేశ, కుల ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన విద్యార్థులకు ఆటంకం లేకుండా మంజూరు విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటున్నారు. అలాగే రైతుల పాసుపుస్తకాల విషయంలో కూడా తను చొరవ చూపుతున్నారని, కావలి పట్టడానికి మంచి తహసిల్దార్ రావడం తను ప్రజలకు చేస్తున్న సేవలను అభినందనీయమని వారు తెలిపారు.

# 25 మద్యం సీసాల పట్టివేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మద్యం బెల్టు దుకాణాలపై దాడులు నిర్వ హించినట్లు సీఐ టి.లక్ష్మణ స్వామి శుక్రవారం పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఇచ్చిన సమాచారం మేరకు నెల్లూరు ఎక్సైజ్ టాస్కోర్స్ అధికారులు, ఉదయగిరి ఎక్సైజ్ పోలీసులు దుత్తలూరు మండలం నందిపాడు, చిం తలకుంట గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 25 మద్యం సీసాలన స్వాధీనం చేసుకోవడంతోపాటు బత్తుల నరసింహులు, దాసు శ్రీనివాసులు అనే వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దారు సుభద్ర శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా రోజుల్లో బూత్ లెవల్ అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల జాబితా మరియు ఫారం-6, 7, 8 దరఖాస్తులతో అందుబాటులో ఉంటారన్నారు. కావున నూతనంగా ఓటు నమోదు చేసుకొనేవారు సద్వినియోగం చేసుకోవడంతో జాబితాలో పేరుందో లేదో పరిశీలించుకోవచ్చని ఆమె సూచించారు.

# గ్రామ సభలో ఆందోళన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములకు సంబంధించి పట్టాదారు పేర్లను తొలగించడంపై సీపీఎం రైతుసంఘం జిల్లా నాయ కుడు కాకు వెంకటయ్య శుక్రవారం రైతులతో కలిసి బిజ్జంపల్లి రైతుసేవా కేంద్రంలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన భూ రీసర్వే గ్రామసభలో నిరసన తెలియచేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు సంబంధించి పట్టాదారు పేర్లు ఎలా తొలగిస్తారని తహసీల్దారు సుభద్ర ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండగా నిపల్లి పంచాయతీలో 2003లో పలువురు పేదలకు భూ పంపిణీలో భూములు మంజూరు చేసిందన్నారు. ఆ భూములను లబ్ధిదారులు బాగు చేసుకుని సాగు చేయడంతోపాటు. బ్యాంకుల నుంచి రుణాలను సైతం తీసుకున్నారన్నారు. అయితే కొందరి పేర్లను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించి ప్రభుత్వ భూములుగా నమోదు చేశారన్నారు. మరికొందరికి నోషనల్ ఖాతాలు పెట్టారన్నారు. భూముల రీసర్వే సమయంలో ఇలా చేసి ఉంటారని విమర్శించారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ గ్రామసభ ముందు నేలపై బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. దీంతో తహసీల్దారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లక్కు రమణమ్మ, ఆఐ సురేంద్ర, వీఆర్వో అంజాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కాలువలను వినియోగంలోకి తీసుకొనివస్తాం




- ఈనెల 18 తర్వాత పనులు
- మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు
- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్న సాగునీటి కాలువలను బాగు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు .స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలువలకు మరమ్మత్తులు, డిసిల్టేషన్ చేయించాలని సమావేశంలో పలువురు రైతు నాయకులు కోరారని అన్నారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువలు అన్ని బాగు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదని, బిల్లులు మాత్రం చేసుకున్నారని మంత్రి అన్నారు. కాలువలు బాగుచేత పనులకు మరమ్మత్తుల కోసం టెండర్లు ఈనెల 18కి పూర్తవుతాయని తరువాత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు సంఘాల నాయకులు, అధికారులు కాలువల పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతుందని, ముఖ్యమంత్రి గారితో చర్చించి నిధులు తీసుకొస్తామన్నారు. ఆక్రమణకు గురైన కాలువలను ఆక్రమణ తొలగించి వెడల్పు చేస్తామన్నారు. ఆపరేషన్ బుడమేరు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఇరిగేషన్ మున్సిపల్ రెవిన్యూ అధికారులతో ఈ ఆపరేషన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆక్రమణ తొలగింపు పై స్పెషల్ డ్రైవ్ కూడా చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన సమీక్షలో కాలువల పనులు చేపట్టిన తరువాత డ్రోన్స్ ద్వారా వీడియో తీయించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ మేరకు జిల్లాలో చేపట్టిన కాలువలు బాగుచేత పనులను వీడియో తీయించాలని కలెక్టర్కు మంత్రి సూచించారు .జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పై దృష్టి పెడతామన్నారు. కావలి, ఉదయగిరి కాలువలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతాంగానికి నీరు అందే విధంగా చూస్తామన్నారు. ఒక్క చుక్క సాగునీరు వృధా కాకుండా రైతులు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో నీటిని వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం సోమశిలలో 69 టీఎంసీలు, కండలేరులో 50 టీఎంసీలు నీరు అందుబాటులో ఉందని, సోమశిల ద్వారా 5 లక్షల 51 వేల ఎకరాలు, కండలేరు ద్వారా 2.26 లక్షల ఎకరాలు మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ మాట్లాడుతూ.. సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉందని, రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరిన ప్రకారం పంట కాలువల్లో పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరే విధంగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే నారు మల్లకు నీటినీ కాలువలకు విడుదల చేశామన్నారు.త్వరలో జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికలు పటిష్ఠంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు .నీటి పంపిణీ ,వినియోగానికి, రైతు సంఘాలతో చర్చించడానికి ఐఏబీ సమావేశం నిర్వహించామన్నారు.

**ఒక టీఎంసీ నీటితో 16వేల ఎకరాలు పండించవచ్చు : సర్వేపల్లి ఎమ్మెల్యే**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. గతంలో సాగునీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి ఒక టీఎంసీ నీటితో 16వేల ఎకరాల్లో పంట పండించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖలోని లస్కర్లకు పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు చెల్లించాలన్నారు. పంట కాలువలు రైతన్నల ఆస్తి అని, వాటిని అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులే కాకుండా రెవిన్యూ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు కూడా కాలువల బాధ్యతలు నిర్వహించే విధంగా చూడాలన్నారు.

**పంట కాలువల ద్వారా నీటిని పరుగెత్తించాలి : కావలి ఎమ్మెల్యే**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గం నాన్ డెల్టా ప్రాంతమని, పూర్తిగా సోమశిల జలాల మీద ఆధారపడిన ప్రాంతమన్నారు. ప్రాజెక్టుల ద్వారా సాగునీరు విడుదల చేసినప్పటికీ, పూడిక తీసిన పంట కాలువల ద్వారా సక్రమంగా నీరు పారి, చివరి ఆయకట్టు పొలాలు నీటితో తడిసినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు.

**పెన్నానది పొర్లు కట్టలు పటిష్టం చేయాలి : కోవూరు ఎమ్మెల్యే**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఇరిగేషన్ విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. కనిగిరి రిజర్వాయర్ కట్టలు బలహీనంగా ఉన్నాయని, రిజర్వాయర్ గేట్లు కూడా మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందన్నారు. పంట కాలువల్లో తక్షణమే పూడిక తీయించి రైతు సోదరులను ఆదుకోవాలన్నారు. కాంట్రాక్టర్ల పనితీరుపై నిరంతర పరిశీలన ఉంచాలన్నారు.

**సాగునీటి చెరువులను ఆధునికరించాలి : సూళ్లూరుపేట ఎమ్మెల్యే**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ బీపీఎస్ సప్లై ఛానల్ ద్వారా 15 చెరువులను నీటితో నింపాలన్నారు. సాగునీటి చెరువులను ఆధునీకరణ చేయాలని కోరారు.

**ఆయకట్టు చివరి రైతుకు నీరు చేరాలి : వెంకటగిరి ఎమ్మెల్యే**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ.. ఆయకట్టు చివరి రైతుకు మీరు చేరాలంటే ఖచ్చితంగా పంట కాలువల్లో తీయాలన్నారు.

**స్వర్ణముఖికి 3టీఎంసీల నీరు వదలాలి : ఎమ్మెల్సీ**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. గతంలో కొందరి నిర్లక్ష్యం వల్ల నీరు వృధా అయిందన్నారు. సాగు, త్రాగునీటి అవసరాలు తీరేందుకు నీటి పొదుపు ముఖ్యమన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు స్వర్ణముఖికి 3 టీఎంసీల నీరు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇరిగేషన్ ఎస్ఈలు దేశ నాయక్, వెంకట రమణారెడ్డి, ఇతర అధికారులు, పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా కోటి సోమవారం..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కోటి సోమవారం రోజు నెల్లూరు మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో భక్తులు విశేషంగా తరలి వచ్చి దీపాలు వెలిగించి తరించారు. కార్తిక మాసంలోనే ప్రత్యేకంగా వచ్చే కోటి సోమవారం రోజు చేసే స్నానం, దానం, ఉపవాసాలకు కోటి రెట్ల అధిక ఫలం ఉంటుందని శాస్త్రవచనం. వ్యాస మహర్షి రచించిన స్కంద పురాణం ప్రకారం కార్తీక మాసంలో సోమవారం రోజున సప్తమి తిథి, శ్రవణ నక్షత్రం కలిసి వస్తే ఆ రోజును కోటి సోమవారం అంటారు. కార్తిక మాసం శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైనది. అందులోనూ కోటి సోమవారం అంటే ఆధ్యాత్మిక పరంగా ఆ రోజును ఎంతో పవిత్రంగా భావిస్తారు.కార్తిక మాసంలో సోమవారాలు, ఏకాదశి, కార్తిక పౌర్ణమి వంటి విశిష్ట తిథుల్లో భక్తులు ఉపవాసాలు ఉంటారు. అలాగే ఒక్క కోటి సోమవారం రోజు చేసే ఉపవాసం కోటి కార్తిక సోమవారాలు ఉపవాసాలతో సమానమని పురాణాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఈ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహారం తీసుకోకుండా రాత్రి నక్షత్ర దర్శనం అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించాలి.కార్తిక మాసంలో వనభోజనాలు విశేషంగా చేస్తుంటారు. ముఖ్యంగా కోటి సోమవారం నాడు చేసే వనభోజనానికి మాములు కన్నా కోటి రెట్లు అధిక ఫలం ఉంటుంది. భక్తులు ఉసిరిక చెట్లు ఉన్న వనంలో ఉసిరిక చెట్టు కింద శివలింగాన్ని, విష్ణు స్వరూపమైన సాలగ్రామాన్ని ఉంచి భక్తితో పూజించి అనంతరం బంధు మిత్రులతో కలిసి సామూహికంగా వన భోజనాలు చేశారు.

## టీడీపీ హయాంలోనే గిరిజన కుటుంబాలు అభివృద్ధి

▶ అధికార పార్టీ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ పరిపాలనలోనే గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందినట్లు బ్రహ్మదేవి అధికారి పార్టీ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య అన్నారు. శు క్రవారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గ స్థాయిలో గిరిజన సదస్సు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలను వేదిక పైకి తీసుకువచ్చి గిరిజన కుటుంబాల సమస్యలను పరిష్కరించే విధంగా దరఖాస్తుల స్వీకరణ తీసుకోవడం చాలా మంచిదన్నారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు ఇతర పనులు అయ్యే విధంగా ఈ సదస్సు ఉపయోగపడిందన్నారు. బ్రహ్మదేవి గ్రామం నుంచి పెద్ద ఎత్తున గిరిజన కుటుంబాలు ఈ సదస్సుకు తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.

## నెల్లూరు గ్రామ దేవతను దర్శించిన సోమిరెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఆలయ లాంచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఓట్యూరు సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన మరమ్మత్తులకు చర్యలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాత ఎంపీడీవో కార్యాలయ భవన మరమ్మ త్తులకు చర్యలు చేపట్టనున్నట్లు పీఆర్ ఈఈ వేణుగోపాల్, డీఈ మణి కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో అప్పాజీ, పీఆర్ ఏఈ శ్రీని వాసరాజులతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీడీవో కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం కార్యాలయంలో మరో భవనంలో కొనసాగుతుందన్నారు. శిథి లావస్థకు చేరిన భవనాన్ని 15వ ఆర్థిక సంఘం నిధులతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయా రు చేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నవాజ్, డీఈవో ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ముందుగా మైదానానికి వచ్చిన వేమిరెడ్డి దంపతులకు కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని పూజ నిర్వహించి ఆశీసులు అందుకున్నారు. అనంతరం స్పటిక లింగానికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం చేశారు. శ్రీ త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. గత 8 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షానికి ఇబ్బంది పడకుండా భారీ షెడ్లు నిర్మించామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం, ఆకాశ దీపం, లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. మా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష



దీపోత్సవానికి వస్తున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈనెల 8, 9, 10 తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం విష్ణువు, శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ నమూనా, అయోధ్యలోని రామాలయం నమూనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు 20 అడుగుల ఎత్తున్న శివుడి విగ్రహాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతోపాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికీ విష్ణువు, శివుడి ఆశీసులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.

# నెల్లూరు నగర ప్రజల సమస్యలపై కమిషనర్‌కు ఎమ్మెల్సీ వినతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర్ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై శుక్రవారం నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో వైసిపి నెల్లూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కలసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గ సంబంధించి పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో 100 కోట్లతో జాఫర్ సాహెబ్ కెనాల్ రెవిట్మెంట్ వాల్‌తోపాటు వాకింగ్ ట్రాక్‌ను, గ్రీనరీను ఏర్పాటు చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇప్పటికే కొన్ని బంకులను ఏర్పాటు చేసినందు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. జాఫర్ సాహెబ్ కెనాల్, సర్వేపల్లి కెనాల్ రెవిట్మెంట్ వాల్ ఎత్తు తక్కువగా ఉండటం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అక్కడ గోడ ఎత్తు పెంచడం గాని లేదా ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రామలింగాపురం ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద సిగ్నల్ లైట్లు లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతంలో గ్రీనరీ పొందించాలని వివరించారు. డివిజన్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులందరికీ తప్పక తెలియజేయాలని, తద్వారా స్థానిక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు పరిపూర్ణంగా మేలు చేసే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. కౌన్సిల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపికకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కోరగా పై సమస్యలపై కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, షేక్ కరిముల్లా, కామాక్షిదేవి, జయలక్ష్మి, సీనియర్ నాయకులు హంజా హుసేని, సిద్ధిక్, నేతాజీ సుబ్బారెడ్డి, ఆలిం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం.. రైతుల పక్షపాతి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు/బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాలెంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శుక్రవారం రైతులకు రాయితీపై వరి వంగడాల బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రైతుల కొరకు ఆలోచిస్తుంటారని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రైతులకు రాయితీపై వరి వంగడాల బస్తాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 30 కేజీల వరి వంగడాల బస్తా 1215 రూపాయలు కాక రాయితీపై 1065 రూపాయలకు



అందించడం జరుగుతుందన్నారు. ఇలా 5ఎకరాల వరకు ప్రతి రైతుకి సబ్సిడీపై వరి వంగడాలను అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ శాఖ ఏడిఏ సుజాత, మండల వ్యవసాయ శాఖ అధికారి సురేంద్ర రెడ్డి, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ వాసవియులు నరహరి వెంకటేశ్వరరావు– జోష్నా దంపతుల కుమార్తె వెంకటసాయి మేఘన వివాహము శుక్రవారం ముసునూరులోని శ్రీదేవి కన్వెన్షన్ హాల్ నందు జరిగింది. వారి ఆహ్వానం మేరకు కావలి వివాహానికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రాజుపాలెం సచివాలయం అకస్మికంగా తనిఖీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని చాగణం రాజుపాలెం సచివాలయంను అకస్మాత్తుగా సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తనిఖీ చేశారు. సచివాలయంల పరిధిలో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ వర్కులను క్లియర్ చేయాలని సచివాలయం సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. సిబ్బంది అందరూ కూడా విధి నిర్వహణ హాజరు తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న 'హెచ్.హెచ్' జియో టాగింగ్ సర్వేను కూడా పరిశీలించారు. అదేవిధంగా తిప్పిరెడ్డిపల్లిలో ఎన్ఆర్‌జీఎస్ వర్కులను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి మెట్ దగ్గర మాస్టర్లను వర్క్ చాట్‌ను కూలీలను పరిశీలించడం జరిగింది.

## బ్రాహ్మణాపల్లిలో సభ్యత్వ నమోదు ప్రారంభం



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి ప్రారంభించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ రామకృష్ణ ఆదేశాల మేరకు ఇంటింటికి సభ్యత నమోదు కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలుకూరి ప్రసాద్, కలవాయి మహేష్ పాల్గొన్నారు.

## ఏపీ ఖోఖో టీమ్‌కు బూదురు ఎంపిక



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ కేంద్రంగా ఐజీఎంసీ స్టేడియం నందు ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌కు సంబంధించి ఖోఖో టీమ్ ఎంపికలు ప్రక్రియ నిర్వహించగా తాను ఏపీ ఖోఖో టీమ్‌కు ఎంపిక అయినట్లు దమ్మాయిపాలెం జడ్పీ హైస్కూలు వ్యాయామ ఉపాధ్యాయుడు బూదూరు రాంబాబు శుక్రవారం తెలిపారు. డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ నందు పాల్గొనడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.